

అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక
ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 352 | మంగళవారం 18 నవంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-




## పుట్టపర్తికి నేడు సీఎం చంద్రబాబు..

# రేపు ప్రధాని రాక




**వారిద్దరూ శ్రీసత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలకు హాజరు**

**తర్వాత అన్నదాత సుఖీభవ పథకం డబ్బు కమలాపురంలో రైతు ఖాతాల్లో జమ చేయనున్న సీఎం**

**46.85 లక్షల మంది రైతుల ఖాతాల్లోకి రూ.3,135 కోట్ల జమ**

**అమరావతి**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం రాత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టపర్తికి రానున్నారు. బుధవారం ఉదయం ప్రధాని నరేంద్రమోదీ ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో పుట్టపర్తికి రానున్నారు. హైదరాబాద్ నుంచి నేరుగా మంగళవారం సాయంత్రం పుట్టపర్తికి చేరుకున్న సీఎం ఈ రాత్రికి అక్కడే బస చేయనున్నారు. బుధవారం ఉదయం 9.25 నిముషాలకు పుట్టపర్తి విమానాశ్రయంలో ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన స్వాగతం పలకనున్నారు. అక్కడి నుంచి ప్రధాని మోదీతో కలిసి శ్రీసత్యసాయి బాబా శత జయంతి వేడుకలకు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. 10 గంటలకు సాయి కుల్వంత్ హాల్లో భగవాన్ శ్రీసత్యసాయి మహా సమాధిని ఇరువురు నేతలు దర్శించుకోనున్నారు. అనంతరం శ్రీసత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో నిర్వహించే శతజయంతి ఉత్సవాలకు ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు హాజరు అవుతారు. ప్రధాని మోదీకి వీడ్కోలు పలికిన అనంతరం 1.15 గంటలకు కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రికి - మిగతా3లో



## ధాన్యం కొనుగోళ్లలో సరికొత్త రికార్డు

**24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి రూ.560 కోట్లు జమ: మంత్రి నాదెండ్ల**

**రాష్ట్రవ్యాప్తంగా ముమ్మరంగా ధాన్యం కొనుగోళ్లు**

**ఇప్పటివరకు 2.36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**

**24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి రూ.560 కోట్లు జమ**

**వాట్సాప్ ద్వారా ధాన్యం విక్రయించే సరికొత్త సౌకర్యం**

**తుపాను నేపథ్యంలో రైతులకు ఉచితంగా టార్పాలిన్ల పంపిణీ**



## ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు జాతీయ అవార్డులు

**వాటర్ షెడ్ పనుల్లో ఉత్తమ పని తీరు ఫలితం**

**న్యూఢిల్లీలో కేంద్ర జల శక్తి మంత్రి పాటిల్ నుంచి అవార్డులు అందుకున్న ఆ జిల్లాల కలెక్టర్లు**

**(అంకుశం ప్రత్యేక ప్రతినిధి, అమరావతి, నవంబర్ 18):** జల్ సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమంలో భాగంగా వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాల పెంపుతో పాటు జల సంరక్షణలో ప్రత్యేక చర్యలు తీసుకున్నందుకు ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలకు జాతీయ స్థాయిలో అవార్డులు దక్కాయి. మంగళవారం న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర జల శక్తి మంత్రి సి ఆర్ పాటిల్ చేతుల మీదుగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, ఆ జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని, ప్రకాశం జిల్లా కలెక్టర్ రాజాబాబు, డ్వామా పీ.డీ. జోసెఫ్ కుమార్‌లు అవార్డులను అందుకున్నారు. - మిగతా2లో




## పుట్టపర్తిలో నారా లోకేష్ గారికి ఘన స్వాగతం..

**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి నవంబర్ 18**



భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతోత్సవాలలో పాల్గొనేందుకు మంగళవారం సాయంత్రం , నారా లోకేష్ ... శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి విమానాశ్రయానికి విచ్చేశారు. పుట్టపర్తి విమానాశ్రయంలో గౌరవ ముఖ్యమంత్రివర్యులకు... రాష్ట్ర రెవిన్యూ శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, బీసీ సంక్షేమ శాఖ మాత్యులు సవితమ్మ, వైద్యారోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్, చీఫ్ సెక్రటరీ విజయానంద్, జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్, ఎంపీ బికేపార్థసారథి, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, ఎంఎస్ రాజు, కందికుంట వెంకటప్రసాద్, బండారు శ్రావణి, దగ్గుపాటి ప్రసాద్, ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్, ప్రముఖ టిడిపి నాయకులు పరిటాల శ్రీరామ్, ప్రముఖ బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం





## హిడ్మా ఎన్ కౌంటర్ పై న్యాయ విచారణ జరిపించాలి

**సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్**

**అంకుశం న్యూస్ విజయవాడ నవంబర్ 18**



ల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకుడు హిడ్మా, అతని భార్య, మావోయిస్టులను ఎన్కౌంటర్ చేయడంపై సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు కె రామకృష్ణ నేడు ఒక ప్రకటన విడుదల చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లిలో ఈరోజు మావోయిస్టు కేంద్ర కమిటీ నాయకుడు హిడ్మాను, అతని భార్యతో సహా ఆరుగురిని పోలీసులు ఎన్కౌంటర్ చేసి చంపటం దుర్మార్గం. ప్రభుత్వంతో చర్చలకు సిద్ధమంటూ మావోయిస్టు నేతలు ప్రకటించినప్పటికీ కేంద్రం దమనకాండ కొనసాగించటం గర్హనీయం. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రభుత్వం చర్చల ద్వారా సమస్యను పరిష్కరించాల్సిందిపోయి, ఎన్కౌంటర్ల పేరుతో నిర్ధాక్షిణ్యంగా చంపటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆంధ్ర, తెలంగాణ బోర్డర్లో ఈరోజు జరిగిన ఎన్కౌంటర్ పై న్యాయ విచారణ జరిపించాలి.

కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా హింసాత్మక విధానాలు మాని, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగంగా మావోయిస్టులతో చర్చలు జరపాలని సిపిఐ తరఫున డిమాండ్ చేస్తున్నాం.

# ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు జాతీయ అవార్డులు

-మొదటిపేజీ తరువాయి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు సంబంధించి..

5502 జల సంరక్షణ పనులు సమర్ధవంతంగా చేపట్టినందుకు జాతీయస్థాయిలో అవార్డు దక్కింది. నీటి సంరక్షణ కార్యక్రమాల్లో విశిష్ట ప్రతిభ కనబర్చిన నెల్లూరు జిల్లాకు దేశ స్థాయిలో జల్ సంచయ్ జన్ భగీదారి 1.0 జాతీయస్థాయి అవార్డు లభించింది. జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకమైన జల్ సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసినందుకు, నీటి భద్రతతో కూడిన భవిష్యత్తు కోసం నీటి సంరక్షణ సమర్ధవంతంగా అమలు చేసిన నేపథ్యంలో సౌత్ జోన్ లో జిల్లాకు ఈ పురస్కారం లభించింది. 2024%-%25 ఆర్థిక సంవత్సరంలో నెల్లూరు జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద ఫారం పాండ్లు 856.. ఇంకుడు గుంటలు 3,495... ఊట చెరువులు 112... చెక్ డ్యామ్లు 166.. డగౌట్ పాండ్లు.. వాటర్ హార్వెస్టింగ్ పాండ్లు 512... రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు 54...రింగ్ ట్రెంచులు 12.. సరిహద్దు కందకాలు 34.. నీటి నిల్వ కందకాలు 14.. చెరువుల పూడికతీత పనులు 247 .. మొత్తం 5,502 భూగర్భ జలాల రీఛార్జ్ పనులు చేపట్టడం ద్వారా ఈ అవార్డును సాధించారు.

**ప్రకాశం జిల్లాకు సంబంధించి..**

వాటర్ షెడ్ పనులలో భాగంగా ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో చేపట్టిన నీటి సంరక్షణకు జిల్లా యంత్రాంగం చేసిన కృషికి గుర్తింపుగా ' రెండవ జాతీయ ఉత్తమ నీటి పురస్కారం ' అవార్డు దక్కింది. కనిగిరి నియోజకవర్గం , పెదచెర్లోపల్లి మండలం, మురుగమ్మి గ్రామ పంచాయతీ



ఎంపికైన విషయం తెలిసిందే.

ఖండిత కందకాల పనులు, చిన్న ఊట కుంటలు, పెద్ద ఊట కుంటలు, డగవుట్ పాండ్స్, అమత్ సరోవర్లు, పూడికతీత పనులు చేయడం ద్వారా దాదాపు 8.21 లక్షల క్యూబిక్ మీటర్ల నీటిని నిలువ చేశారు. ఇందుకుగాను 51 పనులకు దాదాపుగా రూ. 97 లక్షల నిధులు ఖర్చు చేశారు. ఈ పనులలో సాధించిన పురోగతిని తెలియజేసేలా డాక్యుమెంటేషన్ చేయించి గత ఏడాది అక్టోబర్లో కేంద్రానికి నామినేషన్ పంపించారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జూన్ నెలలో కేంద్ర బందం వచ్చి క్షేత్రస్థాయి పరిస్థితిని పరిశీలించింది. భౌగోళికంగా భిన్న పరిస్థితులు ఉన్న ప్రకాశం జిల్లాలోని పశ్చిమ ప్రాంతంలో నీటి సంరక్షణ పనులలో సాధించిన పురోగతిని అభినందిస్తూ జిల్లాకు జాతీయస్థాయిలో రెండో ఉత్తమ పురస్కారాన్ని ప్రకటించింది. జిల్లా కలెక్టరుకు ఒక ట్రోఫీ, ప్రశంసాపత్రం, రూ.1.5 లక్షల నగదును అందించింది.

# ఏపీలోభారీగా ఉద్యోగాలు..

# జాబ్ క్యాలెండర్ రెడీ




**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయనుంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను గుర్తించి, ఊఖీఓా పోర్టల్లో నమోదు చేస్తున్నారు. దాదాపు 99 వేల వరకు నేరుగా నియామకాలకు ఖాళీలున్నాయని అంచనా. రెవెన్యూ, ఉన్నత విద్య, పురపాలక, పంచాయతీరాజ్ వంటి శాఖల్లో వేలాది ఉద్యోగాలు భర్తీ కానున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో జాబ్ క్యాలెండర్ విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీలను గుర్తించి, వాటి వివరాలను సేకరిస్తోంది. ఈ ప్రక్రియలో భాగంగా, మంజూరైన పోస్టులు, ప్రస్తుతం ఖాళీగా ఉన్న స్థానాలు, కాంట్రాక్టు ఉద్యోగుల వివరాలను సేకరించి, ఆర్థిక శాఖ ఆధ్వర్యంలోని నిధి హెచ్ఆర్ఎంఎస్ పోర్టల్లో నమోదు చేస్తున్నారు. కొన్ని ప్రభుత్వ విభాగాలు తమ వివరాలను ఇప్పటికే ఈ పోర్టల్లో నమోదు చేశాయి. మరికొన్ని విభాగాలు ఇంకా ఈ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంది. మంజూరైన పోస్టులు, ఖాళీల వివరాలను పోర్టల్లో పొందుపరిచారు. ఈ వివరాలను ఆయా శాఖల అధిపతులు ధృవీకరించాల్సి ఉంటుంది.ఏపీ ప్రభుత్వ శాఖల్లో ప్రాథమికంగా దాదాపు 30 శాతం వరకు ఉద్యోగ ఖాళీలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఖాళీలలో కొన్నింటిలో ప్రస్తుతం కాంట్రాక్టు ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఇప్పటివరకు, 157 ప్రభుత్వ విభాగాలకు సంబంధించిన మంజూరైన పోస్టులు, ఖాళీల వివరాలను నిర్ధారించారు. ఈ సమాచారం ఆధారంగానే ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ను రూపొందించనుంది. దాదాపు 99వేల వరకు ఖాళీలు నేరుగా నియామకాల (డీఆర్)కు వచ్చేవి ఉన్నాయి. 24 విభాగాల్లో ఖాళీలకు సంబంధించిన వివరాలపై క్లారిటీ రావాల్సి ఉంది. మరో 21 శాఖల వివరాలు నమోదు చేయడం ప్రాసెస్లో ఉంది. ఈ ప్రక్రియ పూర్తయితేనే ఖాళీల లెక్క తేలుతుందంటున్నారు. నిరుద్యోగ యువతతో నేరుగా నియామకాలకు వచ్చే వాటిని చేస్తారు.. కొన్ని పోస్టులను నిబంధనల ప్రకారం ఇన్ సర్వీసు పదోన్నతులతో నింపుతారు.రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో వేలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. రెవెన్యూ శాఖలో మొత్తం 13 వేల ఖాళీలుంటే, ఏడు హెచ్ఓడీలు 4,787 ఖాళీలను గుర్తించారు. వీటిలో 2,552 నేరుగా నియామకాలకు కేటాయించారు. ఉన్నత విద్యా శాఖలో 7 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. విశ్వవిద్యాలయాల్లో 3 వేలకు పైగా ఉన్న ఖాళీలను కోర్టు కేసుల సమస్యలు తొలగించి భర్తీ చేయడానికి చర్యలు మొదలుపెట్టారు. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో ఉన్న 27 వేల ఖాళీల్లో దాదాపు 23 వేల ఉద్యోగాలను నేరుగా నియామకాల ద్వారా భర్తీ చేయాల్సి ఉంది. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగంలో 4 వేలకు పైగా ఖాళీలు గుర్తించగా, వాటిలో 2,600 నేరుగా నియామకాలకు వస్తాయి. వ్యవసాయ శాఖలో 3 వేలకు పైగా ఖాళీలుంటే, వాటిలో 2,400 డీఆర్ పోస్టులు. పంచాయతీరాజ్ శాఖలో నేరుగా నియామకాలకు 26 వేల వరకు పోస్టులు ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. మరో మూడు వేల పోస్టులను ఇప్పటికే ఉద్యోగాలు చేస్తున్నవారికి పదోన్నతుల ద్వారా భర్తీ చేస్తారు. మహిళ, శిశు, విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ సిటిజన్స్ విభాగంలో 2,400 ఖాళీలున్నాయి. వీటిలో 1,820 నేరుగా నియామకాలకు కేటాయించారు. 24 ప్రభుత్వ విభాగాలు, ముఖ్యంగా పాఠశాల విద్యా శాఖ, తమ వద్ద ఉన్న మంజూరు పోస్టులు, ఖాళీల వివరాలను ఇంకా ఖరారు చేయలేదు. దీనివల్ల దాదాపు 30 వేల వరకు పాఠశాల విద్యలో బోధన, బోధనేతర ఖాళీలు ఉండవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమ విభాగంలో నేరుగా నియామకాలకు 10 వేల పోస్టులు సిద్ధంగా ఉన్నాయి. ఏపీఎస్పీ, ఇంటర్మీడియట్ విద్య, డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్, కర్నూలు జలవనరుల ప్రాజెక్టులు, దేవాదాయ, కడప జలవనరుల శాఖ ప్రాజెక్టులు, ప్రజా గ్రంథాలయాలు, ఏపీ భవన్, ఎన్సీసీ, ప్రింటింగ్ స్టేషనరీ, స్టోర్స్ పర్చేజ్ వంటి అనేక విభాగాలు తమ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయలేదు.

# అడగడుగునా అడ్డంకులు...

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయంగా అనుభవం ఉన్న నాయకుడు. అందులో ఏమాత్రం సందేహం లేదు. విజన్ ఉన్న లీడర్ కూడా. అయితే విడిపోయిన ఆంధ్రప్రదేశ్ ను ఆయన ఎంతవరకూ గట్టున పడేయగలరన్నదే ఇప్పుడు ఆ పార్టీ నేతల్లో కలుగుతున్న అనుమానం. హైదరాబాద్ వేరు. ఒక నిర్ణయం తీసుకున్నా.. అప్పటికే హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందడంతో పాటు అన్ని ప్రాంతాల ప్రజలకు అది అనుకూలమైన నివాసయోగ్య ప్రాంతంగా ఉండటం, వాతావరణం అనుకూలత ఇన్ని ప్లస్ పాయింట్ల మధ్య చంద్రబాబు సక్సెస్ సాధించి ఉండవచ్చు. కానీ అమరావతి విషయంలో సక్సెస్ సాధించడం అంత సులువు కాదన్నది వాస్తవం పొలాల్లో రాజధాని నిర్మాణాలను చేపట్టడమే ఒక సాహసోపేతమైన నిర్ణయం. రాజధాని నిర్మాణానికే ఏళ్లు పడుతుంది. భవన నిర్మాణాలకు తరచూ వచ్చే వానలు, సంభవించే పనులు వంటివి సహకరించకపోవచ్చు. ప్రకృతి కూడా రాజధాని నిర్మాణానికి అంత అనుకూలంగా ఉండదు. అదే సమయంలో ఎ నుంచి మొదలుపెట్టి ఎక్కడ వరకూ వెళ్లాలన్నదిఎవరికీ తెలియని పరిస్థితి. రాజధాని నిర్మాణం పూర్తి అంటే కేవలం నాలుగు భవనాలు నిర్మించితే సరిపోదు. అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కూడా కావాలి. కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం సహకరిస్తుంది కాబట్టి గుడ్డిలో మెల్ల. కానీ ఎన్ని కోట్లని అప్పులు తెచ్చి అక్కడ అభివృద్ధి చేస్తారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నఅందకుంటే ఇలా చేయండి మరో మూడేళ్లలో ఎన్నికలు... ఎందుకంటే మరో మూడేళ్లలో మళ్లీ ఎన్నికలు వస్తాయి. అప్పుడు కూటమిలో ఉన్నప్పటికీ ఈసారి రాజకీయ అవసరం బీజేపీకి వచ్చే ఎన్నికల్లో ఉండొచ్చు. ఉండకపోవచ్చు. రాజకీయ అవసరం, టీడీపీ మద్దతు అవసరమైతేనే రాజధాని నిర్మాణానికి కేంద్రం సహకరిస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అదీ నిధులు ఇచ్చి కాదు.. రుణాలు తీసుకోవడంలో వెసులుబాటు మాత్రమే. కానీ వచ్చే ఎన్నికల్లో మోదీ పార్టీకి బంపర్ మెజారిటీ వచ్చి ఏపీ పార్టీల రాజకీయ అవసరం లేకపోతే మాత్రం రాజధాని కాదు కదా.. ఏపీ వైపు కూడా కేంద్ర ప్రభుత్వం చూసే అవకాశముండదు.అందుకే రాజధాని నిర్మాణం మాత్రం చంద్రబాబుకు ఒక సవాల్ అని చెప్పాలి. చెప్పినంత సులువు కాదు. ఆదేశాలు ఇచ్చినంత ఈజీ కాదు.అన్నీ సహకరించాలంటే అందుకు చాలా సమయం కావాలి. కావాల్సిన నిధులు కావాలి. మరి ఇవన్నీ దక్కాలంటే ఎన్నేళ్లన్నది మాత్రం ఎవరికీ తెలియదు.

## రంగు మారిన పత్తిని కొనుగోలు చేస్తాం

**సీసీఐ ద్వారా కొనేందుకు ముందుకొచ్చిన కేంద్రం**

**రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం**

**వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు**



**(అంకుశం ప్రతినిధి, అమరావతి, నవంబర్ 18):** రాష్ట్రంలోని పత్తి రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు గతంలో కేంద్ర ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలపై మంచి పురోగతి జరుగుతోందని వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, మార్కెటింగ్, పాల %-% మత్స్య శాఖల మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. గతంలో లేఖ ద్వారా కేంద్రానికి సూచించిన ఆరు కీలక అంశాలపై ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని మూడు అంశాల అమలు ప్రక్రియను ప్రారంభించింది. దీనివల్ల పత్తి కొనుగోలులో ఏర్పడిన సమస్యలు పరిష్కారం వైపు సాగుతున్నాయి. కొనుగోలు కేంద్రాలు కూడా దశలవారీగా ప్రారంభమయ్యాయని, కొనుగోలు ప్రక్రియ మొదలైందని తెలిపారు. అయితే మొంథా తుఫాన్ ప్రభావంతో పత్తి నాణ్యత సి.సి.ఐ నిర్దేశించిన ప్రమాణాలకు విరుద్ధంగా ఉండటంతో రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను దష్టిలో ఉంచుకొని, మిగిలిన మూడు అంశాలైన ఎల్ 1, ఎల్ 2, ఎల్3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు, వాతావరణం కారణంగా తేమ శాతం 12 శాతం నుండి 18 శాతం వరకు ఉన్న పత్తిని అనుపాత తగ్గింపులతో కొనుగోలు చేయడం, వర్షానికి తడిసిన లేదా రంగు మారిన పత్తిని తగిన ధర తగ్గింపులతో కొనుగోలు చేయాలని కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. ఈ అంశాల ప్రాధాన్యతను వివరించి, రైతులకు తక్షణ ప్రయోజనం కలిగేలా చూడాలని అభ్యర్థించినట్లు తెలిపారు. ఈ సమావేశంపై కేంద్ర టెక్స్టైల్ మంత్రి గిరిరాజ్ సింగ్ సానుకూలంగా స్పందించారని, త్వరలో అనుకూల నిర్ణయాలు తీసుకునే అవకాశముందని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. రైతుల సమస్యలు పూర్తిగా పరిష్కారం అయ్యే వరకూ నిరంతరం అనుసరిస్తాం, కేంద్రం నుండి మంచి ఫలితాలు వచ్చేలా కషి చేస్తాం అని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 2025%-%26 ఖరీఫ్ సీజన్లో 5.39 లక్షల హెక్టార్లలో పత్తి సాగు జరిగి, సుమారు 8 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి నమోదయ్యే అవకాశం ఉందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులు పండించిన పత్తిని కనీస మద్దతు ధరకు సి.సి.ఐ ద్వారా కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేసిందని పేర్కొన్నారు. ఈ కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు సంబంధిత జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటుచేసినట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి కొనుగోలు కేంద్రానికి జిల్లా మార్కెటింగ్ అధికారుల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. రాష్ట్రంలో 11 మార్కెట్ యార్డులతో పాటు 64 జిన్నింగ్ మిల్లులను పత్తి కొనుగోలు కేంద్రాలుగా ప్రకటించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోని 19 జిన్నింగ్ మిల్లుల ద్వారా రూ.56.59 కోట్ల విలువైన 72,240 క్వింటాళ్ల పత్తిని 2,793 మంది రైతుల నుండి కొనుగోలు చేసినట్లు చెప్పారు. అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనప్పటికీ, అధిక తేమ శాతం, కొన్ని జిల్లాల్లో పత్తి తీతలు పూర్తిగా ప్రారంభం కాకపోవడం, అలాగే కొంతమంది రైతులు మొదటి%-%రెండవ తీత పత్తిని కలిపి విక్రయించాలని ఎదురు చూస్తుండటంతో, అన్ని కేంద్రాలలో కొనుగోలు పూర్తి స్థాయిలో జరుగాలంటే కొంత సమయం పడుతుందని మంత్రి వివరించారు. పత్తి కొనుగోలు కోసం కపాస్ కిసాన్ యాప్, సీఎం యాప్ లలో రైతులు స్లాట్ బుకింగ్ చేసుకునేటప్పుడు గ్రామాలలో పనిచేసే వ్యవసాయ సహాయకులు చొరవ తీసుకొని స్లాట్ బుకింగ్ చేయటంలో రైతులకు సహాయం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు.

## ప్రభుత్వాసుపత్రుల్లో 13 క్రిటికల్ కేర్ బ్లాకులు

**రూ.600 కోట్లు ఖర్చు**

**పనుల పురోగతిని సమీక్షించిన మంత్రి సత్యకుమార్**



**(అంకుశం, అమరావతి, నవంబర్ 18):** అత్యవసర వైద్య సేవల కోసం రాష్ట్రంలోని ముఖ్యమైన 24 ప్రభుత్వాసుపత్రుల్లో కొత్తగా 'క్రిటికల్ కేర్ బ్లాకులు' రాబోతున్నాయి. వచ్చే నెలాఖరు నాటికి 13, 2026 ఆగస్టు నాటికి మరో 11 సీసీబీలను వినియోగంలోనికి తెచ్చేందుకు వైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకుంటోంది. వీటి ద్వారా అదనంగా 1,275 పడకలు అందుబాటులోనికి వస్తాయి వీటి నిర్మాణాల పురోగతిని అధికారులు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కు వివరించారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ మిషన్ కింద రూ.600 కోట్ల వ్యయంతో చేపట్టిన వీటి నిర్మాణాలను దశల వారీగా వచ్చే ఏడాది ఆగస్టులోగా పూర్తిచేయాలని అదికారులను మంత్రి ఆదేశించినట్లు వైద్య ఆరోగ్య శాఖ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. కౌవిడ్%-%19 సమయంలో అత్యవసర వైద్యం రోగులకు అందడంలో సవాళ్లు ఎదురయ్యాయి. ఆ సమయంలో నాన్%-%కొవిడ్ కేసుల వారికి సరైన వైద్యం అందలేదు. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు పనరావతం కాకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా 621 సీసీబీల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. దీని ప్రకారం గుంటూరు మినహా 16 బోధనాసుపత్రులు, తెనాలి, అనకాపల్లి, హిందూపురం జిల్లా అసుపత్రులు (3), నరసరావుపేట, పాలకొండ, భీమవరం, రాయచోటి, చీరాల ఏరియా (5) ఏరియా ఆసుపత్రుల్లో వీటి నిర్మాణాలు జరుగుతున్నాయి. ప్రస్తుతానికి నెల్లూరు, ఒంగోలు బోధనాసుపత్రుల్లోని సీసీబీల నిర్మాణాలు దాదాపుగా పూర్తయ్యాయి. వచ్చే నెలాఖరు నాటికి కడప, కర్నూలు, తిరుపతి, హిందూపురం, అనంతపురం, అనకాపల్లి, రాజమహేంద్రవరం, విశాఖ, శ్రీకాకుళం, విజయవాడ, విజయనగరం, 2026 మార్చి నాటికి తెనాలి జిల్లా ఆసుపత్రి, ఆగస్టు నాటికి చీరాల, పాడేరు, ఏలూరు, మచిలీపట్నం, పాలకొండ, నంధ్యాల, భీమవరం, నరసరావుపేట, రాయచోటి, కాకినాడ ఆసుపత్రుల్లో నిర్మాణాలు పూర్తవుతాయి. 50 పడకలతో ఏర్పాటయ్యే 22 సీసీబీల్లో ఒక్కొక్క దానికి (పరికరాలు/యంత్రాలతో కలిపి) రూ.23.75 కోట్లు చొప్పున వ్యయంచేస్తున్నారు. 75 పడకలతో ఉన్న నరసరావుపేటలోని ఏరియా ఆసుపత్రిలో సీసీబీ నిర్మాణానికి రూ.36.35 కోట్లు, వంద పడకలతో తెనాలి జిల్లా ఆసుపత్రిలో రూ.44.50 కోట్లతో సీసీబీ ఏర్పాటు కాబోతుంది. ప్రతి ఆసుపత్రిలో సుమారు రూ.7 కోట్లను పరికరాలు/ యంత్రాల కోసం వ్యయం చేస్తున్నారు. ప్రతి 50 పడకల సీసీబీలో పది పడకలతో ఒక ఐసీయూ, ఆరు పడకలతో మినీ ఐసీయూ (స్టెప్ డౌన్), 24 ఐసోలేషన్ పడకలతో పాటు విడిగా డయాలసిస్ పడకలు, మెటర్నటీ పడకలు, క్యాజువాల్టీ వార్డు అందుబాటులోనికి వస్తుంది. గుండె, శ్వాసకోశ సంబంధిత కేసులు, పాయిజన్ కేసులు, డయాలసిస్, మెటర్నల్ అచిడ్ చై ల్డ్ హెల్త్ ఇతర కేసులు ఇక్కడ చూస్తారు.

## పుట్టపర్తికి నేడు సీఎం చంద్రబాబు.. రేపు ప్రధాని రాక

-మొదటిపేజీ తరువాయి

సీఎం చేరుకోనున్నారు. స్థానికంగా గ్రోమోర్ ఎరువుల కేంద్రాన్ని సందర్శించి అనంతరం రైతులతో సీఎం ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడే ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి అన్నదాత సుఖీభవ%-% పీఎం కిసాన్ రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగిస్తారు. అన్నదాత సుఖీభవ%-% పీఎం కిసాన్ పథకం రెండవ విడతలో రూ.7 వేల చొప్పున 46,85,838 మంది రైతుల ఖాతాలకు రూ.3,135 కోట్లను జమ చేయనుంది. ఈ ఏడాది ఆగస్టు 2వ తేదీన మొదటి విడతగా రూ.7 వేలను ప్రభుత్వం జమ చేసింది. రేపు రెండో విడతగా మరో రూ.7 వేల చొప్పున రైతులకు ప్రభుత్వం జమ చేయనుంది. రెండు విడతల్లో మొత్తంగా రూ.6,309.44 కోట్ల మేర ఆర్థిక ప్రయోజనం రైతులకు కలుగుతోంది.

# జాతీయస్థాయి అవార్డు అందుకున్న కలెక్టర్ హిమాన్షు శుక్ల

**– దేశస్థాయిలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు**

**అంకుశం ప్రతినిధి నెల్లూరు, నవంబర్ 18:** దేశ స్థాయిలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రత్యేక గుర్తింపు పొందింది. జల్ సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమంలో భాగంగా వర్షపు నీటిని ఒడిసి పట్టి భూగర్భ జలాల పెంపుతో పాటు జల సంరక్షణలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల నేతృత్వంలో అధికారుల పనితీరుకు జాతీయస్థాయిలో అవార్డు లభించింది. మంగళవారం న్యూఢిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర జల శక్తి మంత్రి సి ఆర్ పాటిల్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల జాతీయస్థాయి అవార్డు అందుకున్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ గంగాభవాని కూడా అవార్డు స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు.

**5502 జల సంరక్షణ పనులు సమర్థవంతంగా చేపట్టినందుకు జాతీయస్థాయిలో అవార్డు**

నీటి సంరక్షణ కార్యక్రమాల్లో విశిష్ట ప్రతిభ కనబర్చిన నెల్లూరు జిల్లాకు దేశ స్థాయిలో జల్ సంచయ్ జన్ భగీదారి



1.0 జాతీయస్థాయి అవార్డు లభించింది. జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకమైన జల్ సంచయ్ జన్ భగీదారీ కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేసినందుకు, నీటి భద్రతతో కూడిన భవిష్యత్తు కోసం నీటి సంరక్షణ సమర్థవంతంగా అమలు చేసిన నేపథ్యంలో సౌత్ జోన్ లో జిల్లాకు ఈ పురస్కారం లభించింది. 2024–25 ఆర్థిక సంవత్సరంలో నెల్లూరు జిల్లాలో ఉపాధి హామీ పథకం క్రింద ఫారం పాండ్లు 856.. ఇంకుడు గుంటలు 3,495... ఊట చెరువులు 112... చెక్ డ్యాములు 166.. డగౌట్ పాండ్లు.. వాటర్ హార్వెస్టింగ్ పాండ్లు 512... రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు 54...రింగ్ ట్రెంచులు 12.. సరిహద్దు కందకాలు 34.. నీటి నిల్వ కందకాలు 14.. చెరువుల పూడికతీత పనులు 247 .. మొత్తం 5,502 భూగర్భ జలాల రీఛార్జ్ పనులు చేపట్టడం ద్వారా ఈ అవార్డును సాధించారు. జల్ సంచయ్ జన్ భగీదారి అంటే ప్రభుత్వ యంత్రాంగం సమష్టిగా పనిచేసి ప్రతి నీటి చుక్కను సంరక్షించడం, భవిష్య త్తు తరాల కోసం నీటి భద్రతను కాపాడడానికి నీటి సంరక్షణలో ప్రజల భాగస్వామ్యంగా జరిగిన ఈ కార్యక్రమాల ద్వారా వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల రీఛార్జ్, నీటి కొరత నివారణ, ప్రజల్లో నీటి ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడం జరిగింది.

# విజయవాడ రైల్వే స్టేషన్ ను అభివృద్ధి చేయాలి

**– విజయవాడ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులపై ఆరా తీసిన ఎంపీ కేశినేని శివనాథ్**

**– రైల్వే డీఆర్ఎమ్ మోహిత్ సోనాకియా తో ఎంపీ కేశినేని శివనాథ్ భేటీ**





**అంకుశం న్యూస్ విజయవాడ నవంబర్ 18:** ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని పెండింగ్ లో వున్న రైల్వే సమస్యలను త్వరితగతిన పరిష్కారించాలని దక్షిణ మధ్య రైల్వే డీఆర్ఎం మోహిత్ సోనాకియా ను ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. డీఆర్ఎంగా మోహిత్ సోనాకియా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి కలిసిన ఎంపీ కేశినేని శివనాథ్ ఆయనకు అభినందనలు తెలిపి కొండపల్లి బొమ్మ బహుకరించారు. మంగళవారం డి.ఆర్.ఎమ్. కార్యాలయంకు విచ్చేసిన ఎంపీ కేశినేని శివనాథ్ కు డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కమలాకర్ బాబు స్వాగతం పలికారు. ఈ భేటీ లో ఎంపీ కేశినేని శివనాథ్ విజయవాడ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు, కొండపల్లి రైల్వే స్టేషన్ ప్లాట్ ఫామ్ విస్తరణ పనులతో పాటు లెవల్ క్రాసింగ్ గేట్ల అంశం పై చర్చించారు. అలాగే వాంబే కాలనీ – మధురానగర్ మధ్య ఎల్.హెచ్.ఎస్. నిర్మాణం త్వరగా చేపట్టాని కోరారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో ట్రాఫిక్ సమస్య నివారించేందుకు , ప్రజల రాకపోకల ఇబ్బందులు తొలగించేందుకు కె.ఎల్.రావు బ్రిడ్జ్ (ఎర్ర కట్ట) వద్ద ఆర్.యు.బి లు నిర్మించాలని కోరారు. అలాగే ఆర్.వో.బి, ఆర్.యు.బిల నిర్మాణానికి అన్ని అనుమతులు వచ్చిన లెవెల్ క్రాసింగ్ నెం. 316, లెవెల్ క్రాసింగ్ నెం. 147 , లెవెల్ క్రాసింగ్ నెం. 148, లెవెల్ క్రాసింగ్ నెం.8 నిర్మాణానికి టెండర్లు త్వరగా పిలిచి, ప్రాజెక్ట్ లను పట్టాలెక్కించాలన్నారు.ఎంపీ కేశినేని శివనాథ్ అభ్యర్థనలపై డీఆర్ఎం మోహిత్ సోనాకియా సానుకూలంగా స్పందించారు.

# కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటా

**– . అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**– ఘనంగా అనంతపురం అర్బన్ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం**

**– కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి అబ్జర్వర్ కోవెలమూడి, కర్నూల్ అర్బన్ అథారిటీ చైర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్**





**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 18:** తెలుగుదేశం పార్టీకి సేవ చేసిన ప్రతి కార్యకర్తకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తోడుగా ఎల్లప్పుడూ ఉంటూ పని చేస్తానని నాయకుల కంటే కార్యకర్తలే ముఖ్యమని.. వారికి ఏ కష్టం వచ్చినా నేను ముందు ఉంటానని.. ఎంత దూరమైనా వస్తానని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగర శివారులోని ఎంవైఆర్ ఫంక్షన్ హాల్ లో అర్బన్ నియోజకవర్గానికి సంబంధించిన నూతన క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా టిడిపి అబ్జర్వర్ కోవెలమూడి రవీంద్ర, కర్నూల్ అర్బన్ అథారిటీ చైర్మెన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, పలు కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా టిడిపి జెండాకు వందనం చేసి..పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నూతన క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం జరిగింది. 12 మంది క్లస్టర్లు, 12 మంది కో, 56 మంది యూనిట్ ఇంచార్జులు, 56 మంది కోయూనిట్ ఇంచార్జులు, 277 మంది బూత్ కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నూతన కమిటీల్లో ప్రమాణ స్వీకారం చేసిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కొన్ని కారణాలవలన అందరికీ అవకాశాలు రాకపోయి ఉండొచ్చని.. భవిష్యత్తులో వారికి న్యాయం చేసే బాధ్యత నాది అన్నారు. నాకు ఇక్కడ టికెట్ వచ్చినప్పుడు స్వపక్షంలో కొంతమంది వ్యతిరేకించారని, వైసిపి వారు ఏకంగా టపాసులు కాల్చి తమ విజయం ఖరారైందని ఆనందపడ్డారన్నారు. అయితే ఆరోజు నన్ని మీరే ముందుండి నడిపించారన్నారు. ప్రజలు ఇక్కడ నన్ను చూసి ఓట్లు వేయలేదని.. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, ఎన్డీఏ కూటమిని చూసి ఓట్లు వేశారన్నారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో చంద్రబాబు అరెస్టు, నారా లోకేష్ ని ఇబ్బంది పెట్టడం వంటి అనేక సంఘటనలు మనం చూసామన్నారు. చాలామంది కేసులు ఎదుర్కొని జైలకు కూడా వెళ్లారన్నారు. అలాంటి కష్ట సమయంలో పనిచేసిన ఏ ఒక్కరిని నేను మరువలేదన్నారు. కొందరి మాటలు విని నా విజయం కోసం పని చేయకపోయినా.. వారు మన పార్టీ వారేనని.. వారికి ఏ అవసరం ఉన్న తనని ఎప్పుడైనా సంప్రదించవచ్చన్నారు. పార్టీకి ఏ కష్టం వచ్చినా తన భుజస్కందాల మీద వేసుకొని జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ముందుకు నడిపిస్తున్నారన్నారు. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేనివిధంగా కోటి సభ్యత్వాలు నమోదు చేయించారన్నారు. కేవలం 100 రూపాయలు కడితే ఐదు లక్షల ప్రమాద బీమా కూడా కల్పించాలన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో గతంలో కేవలం 23 వేలు మాత్రమే సభ్యత్వాలు ఉండేవని, కానీ ఇప్పుడు 78వేల వరకు సభ్యత్వాన్ని తీసుకెళ్లారన్నారు. తాను కొత్తగా ఎమ్మెల్యే అయ్యానని.. చిన్నచిన్న పొరపాట్లు జరిగి ఉండొచ్చని, కొంత అవగాహన లోపంతో కూడా కొందరు ఇబ్బంది పడి ఉండవచ్చన్నారు. కానీ వీటన్నింటిని ఎవరు మనసులో పెట్టుకోవద్దన్నారు. నాకు ఎవరైనా సరే చిన్న పెద్ద తేడా లేకుండా సూచనలు చేయవచ్చని.. దానిని స్వీకరిస్తానన్నారు. మీకు ఏ కష్టం వచ్చినా ఒక చిన్న ఫోన్ కాల్ చేస్తే చాలు అన్నారు. కొంత బిజీగా ఉన్న సమయంలో ఫోన్ ఎత్తకపోయినా.. ఆ తర్వాత మీ సమస్య తెలుసుకుంటానన్నారు. ఇవాళ మంత్రి నారా లోకేష్ కళ్యాణదుర్గం వచ్చిన సమయంలో పార్టీకి నాయకులు ముఖ్యం కాదని కార్యకర్తలే ముఖ్యమని స్పష్టంగా చెప్పారన్నారు. అందుకనుగుణంగానే కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా నేను ముందుంటానన్నారు. వారి కోసం ఎంత దూరమైన వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. కొత్తగా ప్రమాణ స్వీకారం చేసిన కమిటీ సభ్యులు బాధ్యతాయుతంగా పనిచేయాలని.. పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. గుంటూరు మేయర్, ఉమ్మడి అనంతపురం జిల్లా పార్టీ అబ్జర్వర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. అయితే దీనిని చెడగొట్టేందుకు జగన్ రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. దీనిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. జగన్ రెడ్డి తాత దగ్గర నుంచి అంతా నేరమయమేనన్నారు. పార్టీ కోసం నూతన కమిటీ సభ్యులే కాకుండా ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని సూచించారు. అనంతపురం మేయర్ పీఠంపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరాలన్నారు. 2029 ఎన్నికల్లో మరోసారి 14 స్థానాల్లో గెలిచి మన పార్టీ సత్తా చూపించాలన్నారు. జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ మనం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పడిన కష్టాలు చాలా మంది మర్చిపోతున్నారన్నారు. ఇప్పుడు చిన్న చిన్న సమస్యలకే చాలామంది అలిగి ఇళ్లలో కూర్చుంటున్నారన్నారు. మరికొందరు సోషల్ మీడియా వేదికగా పార్టీ గురించి మాట్లాడటం ఎవరికి నష్టమో ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. ఇది వ్యక్తిగతంగా వారికి నష్టం కల్గిస్తే.. పార్టీపై కూడా ప్రభావం చూపుతుందన్నారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరికి పదవులు వస్తాయని.. ఇప్పుడు కాకపోయినా భవిష్యత్తులో న్యాయం జరుగుతుందన్నారు. పార్టీలో పదవులు శాశ్వతం కాదని.. మీకు మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు. 2029 ఎన్నికల్లో మరింత సమర్థవంతంగా పనిచేసి పార్టీని గెలిపిద్దామని పిలుపునిచ్చారు. కర్నూలు అర్బన్ అథారిటీ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మీ శ్రమ కారణంగానే పార్టీ అధికారంలోకి వచ్చిందని.. రేపు మీరు కష్టపడితేనే మళ్లీ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీ ఇలా దిగ్విజయంగా గెలిచిందంటే ఇందులో ప్రతి ఒక్కరు కష్టం ఉందన్నారు. మీకు ఏవైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని, అక్కడ పరిష్కారం కాకపోతే జిల్లా అధ్యక్షుడు లేదా నారా లోకేష్ వద్దకు కూడా వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. ఎవరూ పార్టీ విషయంలో వ్యతిరేకంగా ప్రచారం చేసుకోవద్దని సూచించారు. ఇప్పటివరకు మనం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో 4పంచాయతీలు, 50 డివిజన్లలో తెలుగుదేశం పార్టీ గెలిచే విధంగా పని చేయాలని సూచించారు.

## పుట్టపర్తిలో ప్రధాని రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర మంత్రులు పయ్యావుల,అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ సవిత ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి నవంబర్ 18:** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతోత్సవాలలో భాగంగా మంగళవారం శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని హిల్ వ్యూ స్టేడియంలో గౌరవ భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ పాల్గొనే కార్యక్రమానికి, చంద్రబాబు నాయుడు గారు బస చేసే ప్రాంతాన్ని నారా లోకేష్ గారి బస చేయనున్న ప్రదేశాల కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు , ఎమ్మెల్యేలు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటి మంత్రి నారా లోకేష్ బాబు రాక సందర్భంగా ఏర్పాట్లను ఏపీ రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక,వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ ,రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రివర్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ , రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖ మంత్రివర్యులు శ్రీ సత్యకుమార్ యాదవ్ ,పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,పరిటాల సునీత,మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తోపాటు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్,ఎస్పీ సతీష్ కుమార్, ప్రధాని నరేంద్ర మోదీ,సీఎం చంద్రబాబు ,డిప్యూటీ సీఎం రాక ఏర్పాట్లను పరిశీలించారు. వీఐపీ,వివిఐపి లు రాక సందర్భంగా వసతి, వాహనాల పార్కింగ్,భద్రతా ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, ఐజీ,ఎస్పీ ఇతర అధికారులతో వారు ప్రత్యేకంగా చర్చించారు. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఆహారం, త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ ,వైద్యం , రవాణా సౌకర్యం కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100 వ జయంతి వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిద్దామని మంత్రులు పయ్యావుల కేశవ్,సత్యకుమార్ ,సవిత, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పరిటాల సునీత,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.

## కుష్టువ్యాధి రాకుండా అవగాహన ఉండాలి

**–జిల్లా లెప్రసీ అధికారి డాక్టర్ జయలక్ష్మి**



**రాప్తాడు, అంకుశం న్యూస్ నవంబర్ 18:** కుష్టు వ్యాధిబారిన పడకుండా ప్రజలు అవగాహన కలిగి ఉండాలని జిల్లా డి ఎం హెచ్ ఓ జిల్లా కుష్టువ్యాధి అధికారి డాక్టర్ జయలక్ష్మి సూచించారు. కుష్టువ్యాధిపై అవగాహన కల్పిస్తూ ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని మంగళవారం రాప్తాడులో పరిశీలించారు. ప్రతి ఆశా కార్యకర్త రోజు కు 20 ఇళ్ల వరకు కుష్టు వ్యాధి సర్వే చేయాలన్నారు. ఇంటి వద్దకు వెళ్లినపుడు ఇంట్లో వారందరికీ స్పర్శ లేని రాగి రంగు మచ్చ లు ఉన్నాయా, కాళ్ళు చేతులు కండరాలతో బలహీనత, కాళ్ళ నుండి చెప్పులు జారిపోవడం, చెవి తమ్మెలు మందంగా మారిపోవడం, కళ్ళు పూర్తిగా మూయలేకపోవడం వంటి ప్రశ్నలు అడిగారు. అనుమానంగా ఉన్న కేసులను పి.హెచ్.సి డాక్టర్ శివకృష్ణ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి సిఫారసు చేయాలన్నారు. డాక్టర్ జయలక్ష్మి, పీఎంఓ నాగన్న మొదట పి.హెచ్.సి కి వచ్చి డా.శివకృష్ణతో కుష్టువ్యాధి గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో డీపీఎంఓ రామదాసు, సీహెచ్ఓ శివప్రసాద్, సూపర్వైజర్ అరుణ, ఎంపీహెచ్ఏ నారాయణ స్వామి, ఏఎన్ఎం ఝాన్సీ, ఆశా కార్యకర్తలు గాయత్రి, చంద్రకళ పాల్గొన్నారు.

## బీహార్‌లో లాలు... అనపర్తిలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి!

**– ప్రజలను భయపెడుతున్న కొత్త 'జంగిల్ రాజ్**




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 18:** అనపర్తిలో బీజేపీ శాసనసభ్యుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాలన పూర్తిగా ఆటవిక పాలనగా మారిందని, ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. బీహార్‌లో లాలూ ప్రసాద్ యాదవ్ పాలనను ప్రజలు 'జంగిల్ రాజ్'గా గుర్తించుకున్నట్టు ... నేడు అనపర్తిలో బీజేపీ శాసనసభ్యుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో అదే తరహా పాలన పునరావృతమవుతోందని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ – అవినీతి, బెదిరింపులు, రౌడీయిజం, గుండాగిరి... ఇవన్నీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాలనలో ప్రతిరోజూ జరుగుతున్న ఘటనలే. పేదల ఇళ్లను కూల్చివేయించడం, ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధించడం, ప్రజల్లో భయానక వాతావరణం సృష్టించడం – ఇవన్నీ ఆటవిక పాలనకు నిదర్శనాలు అని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు. నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మరియు ఆయన కుమారుడు ఆధ్వర్యంలో జరిగే ఈ అణచివేత పాలనను ప్రజలు ఇక భరించబోరని, త్వరలోనే ఈ అనపర్తి జంగిల్ రాజ్ పాలనకు ముగింపు పలికే రోజులు రాబోతున్నాయని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## సమర్థవంతంగా మురుగు కాలువల నిర్వహణ



**రాప్తాడు అంకుశం న్యూస్ నవంబర్ 18:** మండల కేంద్రం రాప్తాడు గ్రామపంచాయతీలో ప్రతి వీధిలోను మురుగు కాలువలను సమర్ధవంతంగా నిర్వహిస్తామని ఎంపీడీఓ బి. విజయలక్ష్మి అన్నారు. గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం నిధులతో కొత్తగా నిర్మిస్తున్న మురుగు కాలువలను మంగళవారం తనిఖీ చేశారు. డాక్టర్ అంబేద్కర్ (ఎస్సీ) కాలనీలో జరుగుతున్న పారిశుధ్ధ్య పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ సాకే తిరుపాల్, ఏపీఓ సావిత్రి, పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ శమంతకమణి, సచివాల సిబ్బంది ఉన్నారు.

# శ్రీసత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత

- సత్యసాయి రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత
- మాజీ ఉప రాష్ట్రపతితో మర్యాదపూర్వక భేటి, అల్పాహార విందు
- ప్రముఖులతో కలిసి బాబా మహా సమాధి దర్శనం







**అంకుశం న్యూస్ అనంతపురం నవంబర్ 18:** శ్రీసత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. మంగళవారం ఉదయం శ్రీ సత్యసాయి రథోత్సవంతో బాబా జయంతి వేడుకలు ప్రారంభమయ్యాయి. వేద పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య సాగిన రథోత్సవంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు రత్నాకర్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు, భక్తులతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఉదయం ఈవేడుకలకు హాజరైన మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడును ఎమ్మెల్యే సునీత మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం అల్పహార విందులో పాల్గొన్నారు. ఆ తర్వాత వెంకయ్యనాయుడు, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీ సత్యసాయి బాబా 9కేజీల బంగారు విగ్రహ ఉత్సవమూర్తికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆ విగ్రహాన్ని వెండి రథంపై ఉంచారు. పట్టణ పురవీధులలో సత్యసాయి బాబా ఊరేగింపు ఘనంగా సాగింది. సత్యమ్మ దేవాలయం నుంచి ప్రారంభమై బాబా ఉత్తర గోపురం వరకు ఎమ్మెల్యే సునీత రథోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ప్రముఖులతో కలిసి శ్రీసత్య సాయి బాబా మహా సమాధిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ బాబా శతజయంతి వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. నడిచే దైవంగా శ్రీ సత్యసాయి బాబా కొన్ని కోట్ల మందికి సేవా కార్యక్రమాల ద్వారా దగ్గరయ్యారన్నారు. ఆ మహానీయున్ని భూమి ఉన్నంత వరకు గుర్తు పెట్టుకుంటారని సునీత అన్నారు..

# టీటీడీసీలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి

- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





**అంకుశం న్యూస్అనంతపురం, నవంబర్ 18 :** టీటీడీసీలో కొత్త కోర్సులను ప్రవేశపెట్టి మరికొంతమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సీడాప్ వారి ఆధ్వర్యంలో నగరంలోని పంగల్ రోడ్ లో ఉన్న టీటీడీసీ సెంటర్ లో నిర్వహిస్తున్న స్కిల్ కాలేజ్ ను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీటీడీసీ యొక్క పరిసరాలను మరియు తరగతి గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినీ విద్యార్థులతో సంభాషించారు. శిక్షణ యొక్క ప్రాముఖ్యత మరియు నైపుణ్యం విశిష్టత గురించి వివరించారు. శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థుల నుంచి శిక్షణ ఎలా ఉంది, భోజనం, వసతులు ఎలా ఉన్నాయనే వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ కాలంలో ఏకాగ్రత వహించి శిక్షణ తీసుకొని ఉపాధి పొంది స్వశక్తి మీద నిలబడి తల్లిదండ్రులకు బాసటగా నిలవాలని, పదిమందికి ఆదర్శప్రాయంగా నిలవాలని సూచించారు. ఈ ప్రోగ్రాం గురించి విద్యార్థులు తమ గ్రామంలో ఉన్న నిరుద్యోగ యువతకు కూడా తెలపాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ సంస్థ పథక సందాలకులు టి.శైలజ, జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పి.సూర్యనారాయణ, డిపిఎం ఫైనాన్స్ సత్యనారాయణ, ఏపీఎం శ్రీనివాసులు, డిఎస్టివో ప్రతాప్ రెడ్డి, సిడాప్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి-సిఐ దొర రాజు

- డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవు
- నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో సిఐ దొర రాజు





**- కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 18:** డ్రగ్స్ రహిత భారతావనిని నిర్మించేందుకు భారత ప్రభుత్వం చేపట్టిన నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం విజయవంతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని మండపేట రూరల్ సీఐ పి.దొరరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం కపిలేశ్వరపురం మండలం అంగర సిద్ధార్థ జూనియర్ కాలేజీ విద్యార్థులతో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ దొరరాజు మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు యువత సహకరించాలని ఆయన కోరారు. నూటికి నూరుపాళ్ళు విద్యార్థిని విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. యువత మత్తుకు బానిసలై తమ జీవితాలను పాడు చేసుకోకూడదు అనే ఉద్దేశంతోనే నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. అలాగే తాపేశ్వరం హై స్కూల్, రాయవరం హై స్కూల్ లో డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలు, అలాగే వాటిని వినియోగిస్తే చట్టపరమైన శిక్షలు విద్యార్థులకు తెలియజేసి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో మత్తు పదార్థాలకు బానిసలైన వారికి చికిత్స అందించడం జరుగుతుందన్నారు. మత్తు పదార్థాలు సరఫరా స్మగ్లింగ్ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ పరిధిలోని ప్రతి పోలీస్ స్టేషన్లో ఉన్నటువంటి పోలీసులతో డ్రగ్స్ రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు పాటుపడతారని ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగర ఎస్సై హరీష్ రావు, కాలేజ్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి లో అంగరంగ వైభవంగా ప్రారంభమైన సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు.

- పురవీధుల్లో సత్యసాయి బాబా రథోత్సవం వేల సంఖ్యలో భక్తజనం







**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి నవంబర్ 18 :**శ్రీ భగవాన్ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా పుట్టపర్తి లో ప్రారంభమయ్యాయి వేలాదిమంది సత్యసాయి భక్తులు ఓం సాయిరాం అంటూ నినదించి సత్యసాయి వేడుకలు లో పాల్గొన్నారు

అసోసియేషన్ జనవాహిని మధ్య కోలాటాలతో, కళాబృందాలు, కీళ్ల గుర్రాలు, డప్పు మంగళ వాయిద్యాలు, వివిధ దేవత మూర్తుల వేషధారణ, వేద మంత్రం చరణ, రంగవల్లులు, సాయి నామస్మరణతో మారం రోగిన పురవీధులు,శతజయంతి ఉత్సవాల్లో భాగంగా రథోత్సవ వేడుకలను ప్రారంభించిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ హాజీ రత్నాకర్ దంపతులు, రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, సవితమ్మ, సత్తు కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, పరిటాల సునీత, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎంపీ మురళీమోహన్, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్,విష్ణువర్ధన్ రెడ్డి, సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ సభ్యులు,

ప్రపంచ ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తిలో సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు ప్రభుత్వము సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ వర్గీయులు సమన్వయంతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు, కార్యక్రమంలో భాగంగా నేడు పురవీధుల్లో సత్యసాయిబాబా రథోత్సవం నిర్వహించారు, వెండి రథంపై 9 కేజీల బంగారు సత్య సాయి బాబా విగ్రహ ఉత్సవ మూర్తిని పూర్వ వీధుల్లో ఊరేగించారు. ముందుగా ప్రశాంత నిలయంలోని సాయి కుల్వంత్ హాల్లో సత్య సాయి బాబా మహా సమాధి వద్ద సత్యనారాయణ వ్రతం. వేణుగోపాల స్వామి సత్యసాయిబాబా లకు అభిషేకము. సీతారామ సమేత లక్ష్మణ ఆంజనేయ స్వాముల పూజా కార్యక్రమాలు భావించి వివిధ రకాల పుష్పాలు బంగారు ఆభరణాలతో అలంకరించి. అశేష జనవాహిని మధ్య వేదమంతోచనాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఒక జయంతి ఉత్సవాలకు పురవీధులన్నీ పచ్చ తోరణాలతో రంగవల్లులతో అత్యంత సుందరీ కరణంగా తీర్చిదిద్దారు. హనుమాన్ కోదలు నుండి గోపురం వరకు వెండి రథంపై సత్యసాయి చిత్రపటాని నుంచి రథోత్సవాన్ని ప్రారంభించార. గోపురం వద్ద నుంచి ప్రశాంతి నిలయంలో అభిషేక పూజా కార్యక్రమాలు అనంతరం. సత్య సాయి బాబా బంగారు వచ్చావా మూర్తిని వెండి రథం పై ఉంచి, వేణుగోపాలస్వామిని, సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయ స్వాముల విగ్రహాలను, వేద మంత్రాలతో వివిధ సంస్కృతిక కార్యక్రమాలు తో డప్పు మంగళ వాయిద్యాల మధ్య సాయి నామస్మరణతో పురవీధులలో ఊరేగిన సాయినాధుని రథోత్సవం. రథోత్సవంలో దేశ విదేశీ భక్తుల సాయి నామస్మరణలతో పురవీధులు మారుమ్రోగాయి. వెండి రథంపై స్వర్ణ విగ్రహ ఉత్సవ మూర్తి దర్శనం భక్తకోటిని ఆకట్టుకున్నాయి. రథోత్సవం వేడుకల్లో పాల్గొనడానికి దేశ విదేశాల నుంచి పుట్టపర్తికి విచ్చేసిన భక్తజనంతో పురవీధులన్నీ కిక్కిరిసిపోయాయి. స్వదేశీ విదేశీ భక్తులతో బారులు తీరిన జనంతో కిటకిటలాడుతున్న పుట్టపర్తి.రథోత్సవ వేడుకల్లో పాల్గొని రథాన్ని లాగిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, సవితమ్మ, ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, పరిటాల సునీత, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎంపీ మురళీమోహన్, సత్యసాయి సెల్ఫ్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ ఆర్జే రత్నాకర్,బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, సత్య సాయి సెంట్రల్ ట్రస్టు సభ్యులు దేశ విదేశాలు భక్తులు,

## స్వామి అమ్మవార్లకు ఉంజల్ సేవలో పాల్గొన్న దత్తుడు శ్రీను దంపతులు





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 18:** అనపర్తి పాతఊరిలో వేంచేసివున్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీక చివరి సోమవారం పురస్కరించుకొని దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. శివనామ స్మరణతో స్వామివారిని దర్శించుకుని ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించుకున్నారు. సాయంత్రం గ్రామానికి చెందిన కొవ్వూరి శ్రీనివాసరెడ్డి(దత్తుడు శీను) శ్రీమతి పార్వతి దంపతులచే ఉయ్యాల సేవ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత స్వామి అమ్మవారి ఉత్సవమూర్తులను (ప్రతిమలను ) అందంగా అలంకరించి ఉయ్యాల్లో కూర్చోబెడతారు. ప్రత్యేక పూజలు నిర్వహించి ఉయ్యాల సేవా కార్యక్రమాన్ని భక్తుల సమక్షంలో వేదమంత్రాల నడుమ వైభవంగా నిర్వహించారు. పూజ అనంతరం యావన్మంది భక్తులు భక్తిశ్రద్ధలతో ఉయ్యాల ఊపుతారు. భక్తులు ఈ ఉంజల్ సేవ వీక్షించడం వల్ల సంతోషం శ్రేయస్సు కలుగుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పోతంశెట్టి శ్రీనివాసరెడ్డి కూటమి నాయకులు తదితరులు పాల్గొని వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు.

## విజయవాడ రీజనల్ పాస్ పోర్ట్ ఆఫీసర్ ను కలిసిన ఎంపీ కేశినేని శివనాథ్



**అంకుశం న్యూస్ విజయవాడ నవంబర్ 18:** : ఇటీవల విజయవాడ రీజనల్ పాస్ పోర్ట్ ఆఫీసర్ గా నియమితులైన ఎస్. విజయలక్ష్మీ కి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అభినందనలు తెలిపుతూ కొండపల్లి బొమ్మను బహుకరించారు . బందర్ రోడ్ స్టాలిన్ సెంటర్ మాల్ లోని పాస్ పోర్ట్ సేవా కేంద్రం లో ఎంపీ కేశినేని శివనాథ్ మంగళవారం ఆమె ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మీ తమ కార్యాలయంలో ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. అలాగే ఎంపీ కేశినేని శివనాథ్ తన సహకారం వుంటుందని తెలియజేశారు.

## పెద్దశేష వాహనంపై పరమపద నాధుడు అలంకారంలో సిరులతల్లి





**అంకుశం న్యూస్ తిరుపతి నవంబర్ 18:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో రెండవ రోజైన మంగళవారం ఉదయం ఏడు తలలు గల పెద్దశేషవాహనంపై పరమపద వైకుంఠనాథుని అలంకారంలో అమ్మవారు భక్తులకు అభయమిచ్చారు. అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాలు, చెక్కభజనల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు వాహనసేవ సాగింది. అడుగడుగునా భక్తులు కొబ్బరికాయలు, కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని సేవించుకున్నారు.శ్రీపద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలలో రెండవ వాహనం పెద్దశేషుడు. లక్ష్మీ సహితుడైన శ్రీవారికి దాసుడిగా, సఖుడిగా, శయ్యగా, సింహాసనంగా, ఛత్రంగా సమయోచితంగా సేవలందిస్తాడు. అభయ వరదహస్తయైన శ్రీవారి పట్టమహిషి అలిమేలు మంగకు వాహనమై తన విశేష జ్ఞానబలాలకు తోడైన దాస్యభక్తిని తెలియజేస్తున్నాడు. సర్పరాజైన శేషుని వాహన సేవను తిలకించిన వారికి యోగశక్తి కలుగుతుంది.

రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు అమ్మవారు హంస వాహనంపై భక్తులకు కనువిందు చేయనున్నారు. వాహన సేవల్లో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, జెఈవో వి. వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి. మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో హరింద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, పలువురు అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమం లో ఉన్న వృద్దలకు అన్నదానం




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ నవంబర్ 18:**పందలపాక గ్రామానికి చెందిన కుక్కలప్రవీణ్ (పౌలు)జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు సహకారంతో రైజింగ్ హ్యాండ్స్ ఫర్ హోప్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో అనపర్తి లో ఉన్న శ్రీ తేతలి రామిరెడ్డి మంగయ్యమ్మ మహిళా వృద్ధాశ్రమం లో ఉన్న వృద్దలకు సాయంత్రం బోజనాలు పంపిణీ చేయడం మరియు భవిత సెంటర్ లో ఉన్న దివ్యాంగుల పిల్లలకు పౌష్టికాహారం రొట్లు , రస్కు పాలు , బిస్కెట్స్ పంపిణీ చేయడం జరిగింది . ఈ కార్ర్యమంలో డాక్టర్ నల్లమిల్లి ఆది రెడ్డి , మరియు వారి కుటుంబ సభ్యులు కుక్కల నాగేశ్వర రావు , కుక్కల రాణి , పోతురాజు వెంకటేష్ , ఎన్.అజయ్ , ఎన్.సునీత , నక్క వినయ్ సాగర్ , కుక్కల ప్రసన్న , కాకర ఐశ్వర్య , కాకర బుజ్జి , కిల్లడి హర్షిత, ఎన్.సహస్ర, ఎన్.నితీష్ రామ్ తదితరులు పాలుగున్నారు .